క్లుప్తంగా

నేడు ఒలింపిక్ డే రన్

మంచిర్యాలటౌన్: ఒలింపిక్ డేను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 8:45గంటలకు మంచిర్యాల ఐబీ చౌరస్తా నుంచి ఒలింపిక్ డే రన్‌ను స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించనున్నట్లు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హనుమంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు, ప్రజ లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హిమోఫిలియాపై అవగాహన

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలో ఆదివారం ఇంటాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిమోఫిలియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇంటాస్ ఫౌండేషన్ మద్దతుతో 58మంది హిమోఫిలియా రోగులకు అవసరమైన ఫ్యాక్టర్ 8 ఇంజక్షన్లు 116వాయిల్స్‌ను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యుడు అభినవ్ హాజరై హిమోఫిలియా వ్యాధి నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ వ్యాధిబారిన పడ్డ వారికి మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన ఇంజక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హిమోఫిలియా సొసైటీ అధ్యక్షుడు మురళీకృష్ణ, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

రామకృష్ణాపూర్: పట్టణానికి చెందిన ఐదు నిరుపేద కుటుంబాలకు జంతు ప్రేమికుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దాతలు మీసాల సత్యనారాయణ కుటుంబం, అతని మిత్రుల సహకారంతో కొద్ది నెలలుగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నట్లు జంతు ప్రేమికుల సంఘం నాయకులు బాబురావు, కోల శ్రీనివాస్ తెలిపారు.

కాసిపేట: మండలంలోని మారుమూల ఆదివాసీ ప్రాంతం తిరుమలపూర్‌లో ఆదివారం 18 ఆదివాసీ కుటుంబాలకు భూపాలపల్లికి చెందిన గాజుల అ ర్పిత జన్మదిన్నాన్ని పురస్కరించుకొని నెల రోజు లకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు. ముత్యంపల్లిలో వృద్ధులకు సైతం నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు హన్మంతు, గాజుల అరుణ్‌కుమార్, పేరాల మహేశ్, మహేశ్, దినేశ్, డేవిడ్, ఆదివాసీలు తదితరులున్నారు.

ఆర్థిక సాయం

నెన్నెల: మండలంలోని చిన్నవెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పొట్యాలకు చెందిన ఆల్వాల వంశీ కొంత కాలంగా నుమోనియా వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నెన్నెల కోవిడ్ వాలంటరీ బృందం వ్యవస్థాపకుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు భీంపుత్ర శ్రీనివాస్ వాట్సాప్ గ్రూపులో బాధితుడికి ఆర్థికసాయం చేద్దామని పోస్టు చేశాడు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సేకరించిన రూ.10వేలను ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. సహకరించిన గ్రూపు సభ్యులకు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

బెల్లంపల్లిరూరల్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువులో ఉన్నతంగా రాణించాలని బెల్లంపల్లిరూరల్ సీఐ అఫ్జలొద్దీన్ అన్నారు. మండలంలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, గుట్కా, మట్కా, మద్యంకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్సై రమేశ్, ఏఎస్సై వలీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్షకులకు కర్రంట్ కష్టాలు..!

- వేలాడే తీగలకు కర్రలే దిక్కు..
- పట్టించుకోని అధికారులు



ఇప్పలగూడ సమీపంలో వేలాడే తీగలకు కర్ర స్తంభం



చెల్కగూడ సమీపంలో తీగలు వేలాడకుండా పెట్టిన కర్ర

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల శివారుల్లోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. వీటితో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో చాలాచోట్ల రైతులే తాత్కాలిక పరిష్కారాలు వెతుక్కుంటున్నారు. వేలాడే తీగలకు కర్రలను ఆధారంగా పెట్టి, ప్రమాదాలు జరగకుండా, మనుషులకు తగలకుండా చేసుకుంటున్నారు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కరించకపోవడంతో అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు. దండేపల్లి మండలంలోని చెలక్కగూడ నుంచి ఇప్పలగూడ వెళ్లే రోడ్డు పక్కన చెలక్కగూడకు చెందిన ఎలమంచిలి హరికృష్ణ పొలంలో విద్యుత్ స్తంభాలకు మధ్య దూరం ఎక్కువ ఉండటంతో, నాలుగు చోట్ల విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. పొలంలో ట్రాక్టర్‌తో దున్నే సమయంలో, హార్వెస్టింగ్ చేసే సమయంలో యంత్రాలకు తగిలేలా విద్యుత్ తీగలు కిందకు ఉన్నాయి. సమస్యను గురించి గత పదేళ్లుగా విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా, సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా ఉంది. దీంతో అతడు యేటా ముందుగా పొలం చుట్టూ



తానిమడుగు సమీపంలో ఓ పొలంలో కర్రస్తంభం

విద్యుత్ తీగలు వేలాడకుండా ఉండేందుకు ముందుగా కర్ర స్తంభాలు ఏర్పాటు చేసుకుంటున్నాడు. ఈ సారి కూడా మళ్లీ కర్రస్తంభాలు ఏర్పాటు చేసి వేలాడే తీగలను పైకి లేపాడు. అధికారులు సమస్యను పరిష్కరించి, కొత్త స్తంభాలు వేసి లూజ్‌లైన్లు సరిచేసి, ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నాడు. మండలంలోని తానిమడుగు సమీపంలో చింతపల్లికి చెందిన మేడిశెట్టి లింగన్న పొలం వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండటంతో సమీప పంట పొలాల రైతులు అతడి పొలం వద్ద కర్రస్తంభం ఏర్పాటు చేసి వేలాడే తీగలను పైకి లేపారు. మండలంలో ఇంకా చాలా చోట్ల లూజ్‌లైన్ల సమస్య ఉంది. అధికారులు లూజ్‌లైన్లను సరిచేసి, అవసరమున్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పదేళ్లుగా ఇబ్బంది పడుతున్నా..



నా పొలం వద్ద నాలుగు చోట్ల విద్యుత్‌లైన్లు కిందకు వేలాడుతున్నాయి. వీటితో ప్రమాదం పొంచి ఉంది. పొలం దున్నే సమయంలో ట్రాక్టర్‌కు తగలడం, పొలం కోత సమయంలో హార్వెస్టర్ యంత్రానికి తగిలేలా ఉన్నాయి. సమస్యను గురించి కరెంటోళ్లకు చెప్పినా పట్టించుకోవడం లేదు. దీంతో నేనే కర్రస్తంభాలు ఏర్పాటు చేసి తీగలను పైకి లేపాను. ఇలా గత పదేళ్లుగా ఇబ్బంది పడుతున్నా.

– ఎలిమంచిల హరికృష్ణ, రైతు, చెల్కగూడ

ప్రతిపాదనలు పంపించాం..

మండలంలోని పంట పొలాల్లో లూజ్‌లైన్లు సరిచేసేందుకు అవసరమయ్యే విద్యుత్ స్తంభాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాం. పోల్స్ రాగానే అవసరమున్న చోట విద్యుత్ స్తంభాలు వేసి లూజ్‌లైన్లు సరిచేస్తాం.

– బాపు, విద్యుత్ శాఖ ఏఈ, దండేపల్లి

చెట్ల కొమ్మలతో కరెంట్‌కు అంతరాయం



బెల్లంపల్లి: చెట్ల కొమ్మలు విద్యుత్ సరఫరాకు ప్రతిబంధకంగా తయారయ్యాయి. కొద్దిపాటి గాలివీచిన కొమ్మలు తీగలకు తగిలి కరెంట్ సరఫరా నిలిచిపోతోంది. దీంతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. బెల్లంపల్లి విద్యుత్ డివిజన్ పరిధిలో ఈ తీరైన పరిస్థితులు ఏటా ఉత్పన్నమవుతున్నా శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోవడంతో సమస్యగా మారింది. ప్రస్తుతం వర్షాకాలం ఆరంభమైంది. ఈ సీజన్‌లో గాలివీయడం, వర్షాలు కురవడం వల్ల ఎలాగు కరెంట్ ఇక్కట్లు ఉంటాయి. ఆ ప్రతికూల పరిస్థితులను ఏదో తీరుగా నెట్టుకు వస్తుండగా చెట్ల కొమ్మలు సవాల్‌గా మారాయి. బెల్లంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి భీమిని, జన్కాపూర్, కన్నెపల్లి, వేమనపల్లి, తాండూర్, కాసిపేట, శివాలయం, నెన్నెల సబ్‌స్టేషన్‌లకు 11కేవీ లైన్ ద్వారా కరెంట్ సరఫరా అవుతోంది. ఆయా ప్రాంతాల కరెంట్ లైన్‌ల వెంట భారీ వృక్షాలు, ఫలసాయాన్ని ఇచ్చే తోటలు ఉండటంతో ఏటా వర్షాకాలంలో కరెంట్ సరఫరాకు ఇబ్బందులు కలుగుతున్నాయి. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లోని జననివాసాల్లో అడపాదడపా ట్రీకటింగ్ చేయిస్తున్నా 11కేవీ విద్యుత్ లైన్ వెంట ఉన్న చెట్ల కొమ్మల జోలికి వెళ్లకపోవడంతో మెరుగైన విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆయా ప్రాంతాల 11కేవీ కరెంట్ లైన్ వెంట ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి కరెంట్ సరఫరా సరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీసీ కెమెరా పరిశీలిస్తున్న సీఐ వేణుచందర్

శ్రీరాంపూర్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 3 గని ముందు ఏరి యాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అన్ని కాలనీల వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దొంగతనాలు, నేరాలు జరిగి నప్పుడు నిందితులను పట్టుకోవడం సులువు అవుతుందన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద, వీధుల్లో కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు రా వాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎ స్సై సంతోశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిపై అక్రమ కేసులు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌నాయక్

భీమారం: లంబాడా హక్కుల పోరాటసమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడు బుక్యా రాజ్‌కుమార్‌పై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ప్రోద్బలంతో ఎస్సై శ్వేత అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఆరోపించారు. మండలంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. జూలై 3న 'చలో జైపూర్ ఏసీపీ కార్యాలయం'కు పిలుపునిస్తున్నట్లు తెలిపా రు. విజయవంతం చేయాలన్నారు. నాయకులు బుక్యా పంతులానాయక్, కృష్ణానాయక్, దశరత నాయక్, హరినాయక్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

మందమర్రిరూరల్: నేరాల నియంత్రణకే కాలనీల్లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి టెంపుల్ ఏరియాలోని కాలనీలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక జాగిలాలతో ఇంటింటికీ తిరిగి తనిఖీ చేశారు. ఓ మహిళా ఇంట్లో 8లీటర్ల సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ధ్రువపత్రాలు సరిగ్గా లేని 27ద్విచక్ర వాహనాలను, 4ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏరియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. నేరాల నియంత్రణకు కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని గంజాయి, మత్తు పదార్థాలు,



కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ శశిధర్‌రెడ్డి

సారా, గుడుంబా లాంటివి విక్రయించొద్దని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్సై శ్రీనివాస్, రామకృష్ణాపూర్ అదనపు ఎస్సై లలిత, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమాజ సేవే లక్ష్యం



ఎన్నికైన వారితో లయన్స్ క్లబ్ సభ్యులు

జైపూర్: సమాజ సేవే లక్ష్యంగా పేద ప్రజలకు చేయుతనందించడానికి లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని లయిన్స్‌క్లబ్ డిస్టిక్ గవర్నర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నూతనంగా ఏర్పడ్డ లయిన్స్ క్లబ్ ఆఫ్ జైపూర్ పవర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా చల్ల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంతెన లక్ష్మణ్, కోశాధికారిగా ముదాం రమేశ్, ఉపాధ్యక్షులుగా పాలమాకుల రాజబాబరెడ్డి, రాచకొండ రవీందర్‌రావు, సభ్యులుగా తాటిపల్లి శ్రీనివాస్, జక్కుల వెంకటేశ్, గుండా శ్రీనివాస్, తొగరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున్, సెక్రెటరీ వడ్లకొండ ఎల్లప్ప, డిస్టిక్ గవర్నర్ నారాయణరెడ్డి, సభ్యులు ప్రమోద్‌కుమార్ రెడ్డి, బాలేటి శ్రీనివాస్‌రావు, ఇరుకుల ఆనందు, సంపత్రావు, రాజేందర్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునీర్‌కు నివాళి

మందమర్రిరూరల్: పట్టణంలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సంస్మరణ సభను ఆదివారం ఆయన మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునీర్ మిత్ర బృందం రాజశేఖర్, అబ్బాస్, గురిజాల రవీందర్‌రావు, హెచ్.రవీందర్, వెంకటరాజం, కాంపెల్లి సమ్మయ్య, మాదాసు రాంమూర్తి, బడికెల సంపత్, గాండ్ల సంజీవ్, సబ్బని కృష్ణ, సుందిల్ల రాజయ్య తదితరులు ఉన్నారు.

పోచమ్మా.. సల్లంగ చూడమ్మా



జన్నారం: బోనాలతో వెళ్తున్న మహిళలు



కొమ్మెర: పాల్గొన్న భక్తులు

జన్నారం: మండలంలోని పొనకల్ ఈర్లగుట్టపై వెలసిన నల్లపోచమ్మ తల్లికి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. మేదర కులస్తులు భక్తి శ్రద్ధలతో బోనాలు వండి డప్పు, వాయిద్యాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించి ఆదివారం మొక్కులు తీర్చుకున్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఆషాఢం మాసం పురస్కరించుకొని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట, నంనూర్ గ్రామాల్లో ఆదివారం వాడపోచమ్మకు ప్రత్యే పూజలు చేశారు. మేకలు, కోళ్లు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

కొమ్మెరలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

చెన్నూర్‌రూరల్: మండంలోని కొమ్మెర గ్రామంలో పోచమ్మ ఆలయంలో ఆదివారం నూతనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూజారులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని, అందరు సుఖః సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.



పుణ్య స్నానానికి దారేది?

గోదావరి వద్ద కోతకు గురైన రోడ్డు

దండేపల్లి: మండలంలోని గూడెం గోదావరి నది తీరానికి నిత్యం అనేక మంది భక్తులు పుణ్యస్నానాలకు వస్తుంటారు. కానీ ఇక్కడ భక్తులు స్నానాలు చేసేందుకు సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పుష్కరాల సమయంలో పుష్కర ఘాట్లు నిర్మించినప్పటికీ, ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌తో ఏడాదిలో సుమారు 8 నెలలు అవి నీట మునిగి ఉండటంతో శిథిలమయ్యాయి. దీంతో గోదావరి నదిపై గల పాత వంతెన సమీపంలో భక్తులు స్నానాలు చేసేవారు. అయితే పాత వంతెన రోడ్డు కోతకు గురికావడంతో ప్రస్తుతం నదిలో స్నానాలు చేసేందుకు వెళ్లాంటే దారి లేక స్నానాలకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నదివద్ద పుణ్యస్నానాలు చేసేందుకు తగిన వసతులు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



ఒంటెలతో రాష్ట్రాలు దాటి...

భీమారం: రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన గొర్రెల కాపరులు ఒంటెలను తీసుకొని మంచిర్యాల–చెన్నూర్ జాతీయ రహదారి గుండా వెళ్తుండగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది. గొర్రెల పెంపకమే ప్రధాన వృత్తిగా చేసుకొని, పశుగ్రాసం కోసం ఇలా రాష్ట్రాలు దాటి వస్తుంటామని వారు తెలిపారు. కాగా గొర్రె కాపరులు వారి ఆహారంతో పాటు ఇతర వస్తువులను ఒంటెలపై పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. కాగా ఒంటెలను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపి వాటితో సెల్ఫీలు తీసుకున్నారు.

రోడ్డు లేక రైతుల పాట్లు



వేమనపల్లి: వర్షాకాలం వచ్చిందంటే చాలు వేమనపల్లి మండల కేంద్రంలో బొగుడగూడం రూట్‌లో పంటసాగు చేసే రైతులందరికీ ఆందోళన మొదలవుతోంది. రోడ్డు సౌకర్యం లేక వాహనాలు వెళ్లే పరిస్థితి ఉండదు. దీంతో పంట సీజన్‌కు సరిపడా ఎరువు బస్తాలను తీసుకెళ్లేందుకు రైతులు వర్షాలకు ముందే ఇబ్బంది పడుతున్నారు. బొగుడగూడం నుంచి పాత కల్మలపేట, పాత గొర్లపల్లి రూట్‌లో రోడ్లు బురదమయంగా మారుతాయి. ఎంచ ఒర్రెతో పాటు పలుచోట్ల రోడ్డుపై కల్వర్టులు లేక ఎడ్లబండ్లు కూడా ఆ రూట్‌లో వెళ్లలేని దుస్థితి. దీంతో వర్షాలు ఎక్కువ కాకముందే రైతులు ఎరువులు కొనుగోలు చేసి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో తీసుకెళ్లి పత్తి చేళ్లల్లో నిల్వ పెట్టుకుంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెనలు నిర్మించి రైతుల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ముప్పు



మంచిర్యాలటౌన్: మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో నిత్యం వేలాది వాహనాలు వెళ్లే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా ప్రతీ పిల్లర్‌కు ఒక చెట్టు చొప్పున బ్రిడ్జి అంతా వృక్షాలు పెరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం వృక్షాలను మొదళ్ల వరకు తొలగించినా, వేర్లు పిల్లర్లలోనే ఉండడంతో, అవి మళ్లీ ఏపుగా పెరుగుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పట్టణ ప్రజలు, వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నియామకం

జైపూర్: మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బేతు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల పాపిరెడ్డి, మద్దుల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, రిక్కుల జనార్దన్‌రెడ్డి, మిగితా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.